# పాముల నిచ్చెన



"ఎవనవాడు యూరపు వెళ్తున్నాట్ట—" అని కాఫీనుగించి అల్లంముక్క నోట్లో వేసుకున్నాడు దళపతి.

"హా !" అన్నాడు కంసుడు (కందాళ పాలెం సుబ్బారాయుడు)

"ఇంకా చూస్తూ ఉండు. . . చాగ్లా తర్వాత వీడు మన ఎడ్యుకేషన్ మినిష్టరయి పోతాడు—"

"బాబోయ్—" అని వణికి పోయాడు కంసు.

అది మే నెల. ఎంత క్రొత్త వాడయినా వణకవలసిన ఋతువు కాదది ఢిల్లీలో.

*   *   *

సుమారు ఏడాది కింద ఒకనాడు పాత ట్రంకు చేత ధరించి రాజధానిలోకి దిగాడు ఎం. ఎస్. పీతాంబరరావు అన్న నీలమేఘశ్యాముడు. కరోల్బాగ్ అయితే బాగుంటుందనీ, అక్కడ దేశం వాళ్ళుంటారు కదా అనీ మెల్లిగా అక్కడికి చేరాడు. కాని తీరా చూస్తే ఎక్కడ దిగడమో తెలియలేదు. ఒకానొక గోల్‌చక్కర్ వద్ద చక్కర్లు కొడుతుండగా ఇతడిని గమనించిన రామ్మూర్తి అడిగాడు : "అయ్యా ! మీరు తెలుగు వాళ్ళా ?" అని.

అంతే ! ట్రంకును క్రిందకు దించి, అమాంతం ఎగిరి గంతేసి రామ్మూర్తిని గట్టిగా కౌగలించుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు పీతాంబరుడు.

ఇదేదో 'దౌర్జన్య చర్య' కాబోలు ననుకున్న కానిస్టేబిల్, హుకుంసింగు ఓ నిముషం ఆగి ఆ తర్వాత, అలవాటు చొప్పున 'చాయ్' దుకాణం లోకి దూరిపోయాడు. పాపం రామ్మూర్తి !— దేశం కాని దేశంలో దేశం వాళ్ళు ఒకరికి ఇంకొకరిని చూస్తే ఎంత ఇదో అనుకున్నాడు, పీతాంబరుని కౌగిలిని విడిపించుకున్నాడు. పీతాంబరాన్ని తన ఇంట్లోకి తీసుకెళ్ళాడు. స్నానం, భోజనం, ఉండడానికి గది— అన్నీ ఏర్పాటు చేయించాడు. "అయ్యా! మీకో ఉద్యోగం దొరికి, మీరింకో గదిలోకి మారేదాక మా ఇంట్లోనే—మా ఇంట్లో ఒకరుగా ఉండండి—" అన్నాడు శ్రీరామ చంద్రుడిలాటి రామ్మూర్తి. 'ఇంతకన్న కావలెనా ?'

ఇరవై నాలుగు ఘంటలలో స్థానబలిమి సంపాదించుకున్న పీతాంబరం స్వంత బలిమి నిమిత్తం కార్యక్రమం ఆరంభించాడు. నాలుగు రోజులలో కరోల్బాగులోని 'మన' వాళ్ళందరి జాబితాను తయారు చేశాడు. కొందరితో చుట్టరికం కలిపాడు. కొందరిని (మగవారిని) కౌగలించుకున్నాడు. కొందరితో కలిసి క్రుశ్చేవ్ మీద ఘాటయిన అభిప్రాయా లిచ్చాడు.... ఈ విధంగా కరోల్బాగ యింతర్వాత మోతీబాగ్, లోడీకాలనీ, ఇత్యాది చోట్లగల 'మన' వాళ్ళందరిని పని గట్టుకుని వెళ్ళి పలకరించి వచ్చాడు. ఇవ్విధమున పక్షం రోజులలో అందరికీ తను తెలిసిన వాడయ్యాడు పీత.

ఒక నెల తర్వాత ఒక రోజు అమర్ కాలనీలో ఉన్న సుబ్బారావుగారింటికి వెళ్ళాడు పీత.

మాటల సందర్భంలో— గమనించాడు హాల్లోని టేబిల్‌మీద శిల్పాన్ని.

"ఆహా ! ఎంత బావుందండి ! ఆగాయని వీణ పట్టుకోవటంలో ఎంత సొగసు ఒలికించారండీ మహాశిల్పి ! ! చ్చొ చ్చొ చ్చొ ! ఆహా !"

"అవునండీ ! జైన్ అని నా స్నేహితుడున్నాడు కలకత్తాలో.... అతడు తయారు చేసి ఇచ్చాడు దీనిని—" అన్నాడు సుబ్బారావు.

"ఆహా ! ఏమి జీవం.... ఏమి అందం.... నిజంగా మీరు అదృష్టవంతులండీ—" అని మురిసిపోయాడు పీత.

చిరునవ్వుతో వూరుకున్నాడు సుబ్బారావు.

పీత సూచించాడు— "దీనిని గనుక "క్లోజప్" తీస్తే బ్రహ్మాండంగా ఉంటుంది.

కాబోలునని తలాడించాడు సుబ్బారావు.

"నాకు దీన్ని మాంఛి 'యాంగిల్'తో ఫోటో తీసి, ఆ ఫోటోని 'పారిస్ జర్నల్ ఆఫ్ ఆర్ట్స్'కి పంపించాలని మహా ఇదిగా ఉంది.... మీరేమీ అనుకోక పోతే ఒక్కరోజుపాటు దీనిని నాతో ఉంచుకోవడానికి అనుమతి ఇవ్వండి.... ఈ రాతికావ్యాన్ని రమణీయమైన సెట్టింగ్‌లో నిలిపి చక్కటి ఫోటో ఒక్కటి తీసుకుంటాను."

సుబ్బారావు పలకలేదు.

"మీరేమీ జంకకండి. ఈ శిల్పాన్ని

నా ప్రాణంలా చూసుకుంటాను. మీకు మళ్ళా పువ్వుల్లో పెట్టి తెచ్చిస్తాను."

"అలాగే లెండి. మీరంతలా ఇష్టపడుతుంటే నేనెలా కాదనగలను—"

"మీకు చాల ఋణ పడ్డానండీ ! సుబ్బారావు గారూ, మీలాంటి వారి కళా హృదయం నాకు తెలుసు లెండి, నాకు తెలుసు" అని తెల్లగానవ్వి ఆ 'వీణా పాణి' శిల్పాన్ని తన తోలుసంచిలో ఉంచుకున్నాడు సీత. సుబ్బారావు గారికి నమస్కారం చెప్పి బయలు దేరాడు......

ఇది జరిగిన వారానికి ఆగస్టు నెల వచ్చింది.

ఆ నెలలో పదిహేనో తారీఖు వచ్చింది. అది, స్వాతంత్ర్య దినం.

అనేక వేల మందితో బాటు ఎర్రకోట మైదానం చేరుకున్నాడు సీత.

బ్రహ్మాండమైన దినం. లోలెడు పోలీసులు. ఉక్కుగోడలాటి బందోబస్తు. అయితేనేం, ఎలాగో దారి చేసుకుని చకచక ముందుకు వెళ్ళిపోయి తన దగ్గరున్న కెమేరాతో నెహ్రూగారిని, జనాన్ని, ఎర్రకోటనూ ఎడాపెడా ఫోటోలు తీశాడు సీత.

నెహ్రూగారు జండా ఎగరవేసిన తర్వాత ప్రసంగం చేస్తున్నారు. జనం నిశ్శబ్దంగా వింటున్నారు. సీతకళ్ళు అప్రయత్నంగా ఆకుపచ్చ కోటాయన మీద పడ్డాయి. 'అయన్ని రాజమంత్రి కాదూ ! దానవాయిపేటలో పసుపు మేడలో ఉండే వాడు కాదూ ఈయనా ! విశాలాక్షత్తయ్యకు దగ్గరి చుట్టం కూడాను. ఇక్కడో పెద్ద హోదాహోదా అని వార్త.... ఇహనేం— ఇది మంచి సమయము, మించనీకుము—' అంది మనసు. ఆకుపచ్చ కోటాయన అయిదో మంత్రిగారితో ముచ్చటిస్తున్న క్షణాన తపీమని ఒక్క ఫోటో లాగేశాడు సీత. నాలుకతో క్రింది పెదవిని తడుపు కోగా అది ఆ ఉదయపు ఎండలో — త్రాచుపాములా మెరిసింది.

మూడోరోజు పొద్దున్న ఏడింటికల్లా లిన్‌లిత్‌గో రోడ్డుమీదున్న ఒక పెద్ద బంగళాలో దర్వాన్ ముందర నిలబడ్డాడు. దర్వాన్ బీడీ ముట్టించి, కళ్ళు మూసుకుని పొగ లాగాడు.


సీత దగ్గాడు. "అయ్యాగారిని చూడాలి, ఆంధ్రా నుండి వచ్చాను—" అన్నాడు.

"క్యా ! అఫ్రికా సే ఆయే ... హాయ్ రే హాయ్" అని ఆశ్చర్యపడ్డాడు దర్వానుడు. ఈ క్రొత్త శాల్తీని పసిగట్టి, ఉరిమి తరుముదామని ఉరికి వచ్చిన 'జిమ్మీ' అన్న శౌర్యవంతమైన శ్వానము— తక్కున ఆగిపోయింది. 'జాని భాషతో "అమ్మ వాయనోయ్ !' అని తోక బాదుకుని పరుగెత్తి వెళ్ళిపోయింది.

ఈలోపుగా ఆకుపచ్చ కోటాయన కారులోకి ఎక్కనుండడం గమనించిన సీత కారుమీదకి లంఘించు సింహంబు కరణి లంఘించాడు. తన సంచిలోనుండి తీసి కాబినెట్ సైజు ఫోటోని ఆకుపచ్చ కోటాయనకు అందించాడు. ఆయన ఆ ఫోటోని చూశారు. అందులో తనూ మంత్రిగారూ ఉండడం గమనించారు. కాస్త వెనకాతల సిగ్గుపడుతూ నిల్చుంది ఎర్రకోట ....

రెండు వారాలు తిరక్కుండా ఉద్యోగం వచ్చింది సీతకు. ఇంకో వారానికల్లా రామకృష్ణపురంలో ఒక వాటాని అద్దెకు కుదుర్చుకున్నాడు. రామ్మూర్తి కుటుంబంతో 'సహా' సినిమాకు వెళ్ళినప్పుడు సీత రామ్మూర్తి ఇచ్చిన గదిని ఖాళీ చేశాడు.

సీత ఉద్యోగంలో చేరిన నెల తర్వాత దక్షిణాది నుండి ఒక యాత్రాస్పెషల్ వచ్చింది. అందులో ఉన్న జనంలో—"ప్రపంచంలో ఎనిమిదో వింత— ఆంధ్రులలో ఐకమత్యం"— అన్న సిద్ధాంతం రాసిన డాక్టర్ సిద్ధేశ్వరరావు, సుప్రసిద్ధ వేదా



# హాస్యవిలాస

[illegible] కారిగానూ ఉన్నారు.

ఈ ముగ్గురికీ సన్మానం చేసితీరాలని తాతారావూ, పేరిశాస్త్రీ కలిసి తీర్మానించారు. వీళ్ళిద్దరూ ఎవరూ అంటే 'సన్మానాల స్పెషలిస్టు' లని చెప్పుకోవచ్చును. "తెలుగు బిడ్డలు గడ్డను విడిచి ఇంతదూరం వచ్చినప్పుడు వాళ్ళని మనం ఆదుకోకపోతే మరెవరు ఆదరిస్తారు? ఉజ్జ్వలమైన సంస్కృతికి వారసులం మనం. దానిని పోషించకపోతే—(ఛీ!) మనము మనమే" లాంటి డైలాగులు తాను అను కుని, తాతారావూ పేరిశాస్త్రీ కలిసి పోటా పోటీని బయలుదేరి ఇచ్చినవాళ్ళ దగ్గర చందాలు, ఇవ్వనివాళ్ల దగ్గర ప్రోత్సాహపు కబుర్లు, అయిడి యాలు వసూలుచేసుకుని, ఆదివారం ప్రొద్దున అనంతపద్మనాభస్వామి ఆలయ ప్రాంగణంలో చారి, సిద్దేశ్వరరావు, మనోహరమూర్తి గారలకు సన్మానం ఏర్పాటు చేశారు. ఆ విషయాన్ని పత్రికలలో వేయిం చారు. కరపత్రాలు పంచిపెట్టారు.

ఆదివారం వచ్చింది.

ఆహూతులందరూ ఆసీనులయ్యారు. పెద్ద వాళ్ళు ముగ్గురికీ పూలులు వేశాడు తాతారావు. పేరిశాస్త్రి పెద్దలు ముగ్గురి గురించి మూడు ముక్కలు చెబుతానని లేచి నిల్చుని—"మా సంస్కృతీ సంఘం తరఫున—" అంటుండగా ఆడియన్స్ లోంచి విశ్వామిత్రుడు లేచాడు: "నాన్సెన్స్! మీది సంస్కృతీ సంఘం కాదు. మీది సమాజం. సంస్కృతీ సంఘం అంటే మాది—మా మేన మామ స్థాపించింది. కావాలంటే రిజిస్ట్రార్ ఆఫ్ సుకు పదండి. లేదా రిట్ పిటీషన్ పంపిస్తా, కాచుకోండి"—అంటూ మీసం ఉండాల్సిన చోట చేయి వేశాడు.

అక్కడ కూర్చున్న—(ముగ్గురి పెద్దలతో కలిపితే) ముప్పైతొమ్మిది మందిలో ఒకడయిన కంసుడి తల సిగ్గుతో ఇదివరకే వంగిపోయినది, ఇప్పుడు దానిని నేలకేసి కొట్టుకుందామనిపించింది.

రెండు నిముషాల తర్జన భర్జన తర్వాత, విశ్వామిత్రుడి నోరు మూసి, పేరిశాస్త్రియొక్క మూడువేల ముక్కల పిమ్మట—పరమ రమణీయ మైన నాటకీయతతో—తటాలున లేచి నిల్చుని "అధ్యక్షులవారనుమతిస్తే మన ఈనాటి ఘన మైన అతిథులమీద నేను రాసిన కొన్ని పద్యాలు చదివి వినిపిస్తా" నన్నా డాకాయన. కాకులమధ్య ఈ గండు కోయిల ఎవరా అని గమనించిన కంసుడికి సీత కనపడినవాడాయెను ....

గుంగలు మూడు పద్యాలు చదివిన సీత అంతటితో ఆగలేదు. "సోదరులారా! మీ రనుమతిస్తే ఇటీవల మొన్న మొన్ననే వెళ్లిపోయిన సంక్రాంతిమీద నేను రాసిన గేయాన్ని మనవిచేసుకుంటాను. ఈ గేయం యొక్క ప్రత్యేకత ఏమిటంటే, దీనిని కేవలం ఒక్క సంక్రాంతికే కాక సర్వ సంక్రాంతులకూ సరిపడే స్థాయిలో రచించడమైనది" అంటూ ఆ గేయం పఠించాడు. శ్రోతల చప్పట్లు విన్పిం చుకోకుండా అది ముగించి ఇంకా ఇలా అన్నాడు సీత:

"'వేణ్హాగారు గతవారం రేడియోలో చేసిన ప్రసంగం విన్న తక్షణం నాలో ఉప్పొంగిన భావ తరంగాలను కాగితంమీద పెట్టాను. 'ఏముకల గూళ్ళు—ప్రగతికి రాళ్ళు' అన్న ఈ గేయం తాలూకు ఇంగ్లీషు తర్జుమా నిన్ననే వేణ్హాగా రింటో ఇచ్చి వచ్చాను. మిగతా పదమూడు దేశ భాషలలోకి దీన్ని తర్జుమాచేసే విషయంమీద ఏఐయ్యార్ వాళ్ళకి రాశాను—"

ఇంక లాభం లేదనుకున్నారు కాబోలు—తాతా రావూ పేరిశాస్త్రీ కలిసి సీతయొక్క చెరో రెక్కా పట్టుకుని సీటుని చూపించారు.

వచ్చిన పెద్దలలో ఒకాయన—గట్టిగా ఊపిరి పీల్చుకుని "అయ్యా! ఈ మహానగరంలో మీ రింత మంది తెలుగువాళ్ళు పిరికచేసుకుని వచ్చి మాకు ముక్తకంఠంతో ఇట్లా ఘనంగా చేసిన సన్మానానికి ఎట్లా కృతజ్ఞత చెప్పాలో తెలియకుండా ఉంది—" అని కూర్చున్నారు. ఆయన వేసిన జోక్ ఇంకెవరి కన్నా అర్థమయిందేమోనని పరీక్షించాడు కంసుడు. కెమెరా సరిచేసుకుంటున్న సీతకు, భారతప్రభుత్వం వారి ఒక శాఖలో అతి పెద్ద స్తంభంలాంటివా డొకరితో కలిసి ముసిముసినవ్వు లాడుతున్న పేరి శాస్త్రి, తాతారావూ కన్పించారు.

—[illegible] రాత్రి [illegible] కింద [illegible] చెప్పాడు—"నాన్నా కంసుడూ! ఇంద్రప్రస్థంలో నాయకులు మాట్లాడే భాష వేరు. అందులో సంఘ సేవ అంటే 'సీనియారిటీతో పనిలేని ప్రమోషన్' అని అర్థం. సన్మానం అన్నది ఒక లక్ష్యం కాదు అది 'ఇంకో లక్ష్యానికి రాచబాట' అని తెలుగులో చెప్పాలి."

అప్పటికి అర్నెల్లుగా ఆ వూళ్ళో ఉంటున్న కంసుడూ అందుకున్నాడు. "అయితే మరి పదిమంది మందికి మించనిదయితే సభ అని పేరు. అంత కన్న ఎక్కువమంది ఉంటే—అది మహాసభ అనుకో వచ్చు...."

"బేష్, మేనల్లుడా బేష్! నువ్వు గ్రహిస్తున్నా వన్నమాట. మరొక్కటుమకో బుల్లోడా ఏదయినా హాలులోని సామగ్రి అంతా ఆరోగ్యంగ ఉంటే అక్కడ సభ గాని, మహాసభ కాని జరు లేదని తిరుమలేశుడి భావము—"

కంసుడు నవ్వాడు. కాని అది నవ్వుకాదు—

—ఇంకోరోజు పొద్దుటివేళ.

ఆకుపచ్చ కోటాయన వాళ్ళ బంగళా వరం డాలో కూర్చుని పేపరు చదువుకుంటున్నారు. ఇంతలో వాళ్ళావిడ అటొచ్చింది. ఒక్క చూపు చూసింది. పేపర్ చదివే మొగుళ్ళమీద పెళ్ళాలకుండే కోపమంతా ఆ చూపులో నిండివుంది.

"మీరేమీ బొత్తిగా పట్టించుకోవడమే లేదు—" అంది త్రిపురసుందరమ్మ.

పత్రికమండి ఇటు తిరక్కుండానే అన్నారు ఆకుపచ్చ కోటాయన. "త్రిపురం! త్రిపురం .... ఇదిగో విను! రుమానియాతో మాట్లాడుతూ కృశ్చేవ్ ఏమన్నాడంటే—"

"ఆ .... ఏమంటాడూ—ఇంటి మొగాడిని కొంపలో విషయాలు చూడమంటాడు—" అంటూ పేము కుర్చీ లాక్కుని ఆయన ఎదుట కూర్చుం దావిడ.

ఆకోగారికి కృశ్చేవ్ మాటలకన్న వాళ్ళావిడ మాటలు 'మోస్ట్ అర్జెంట్' అన్పించాయి. పేపర్ క్రింద పడేశారు—"ఏమిటోయ్ నీ పాట?" అంటూ.

"అవునవును, పాటగానే ఉంటుంది! ఎందు కుండదూ—? ఒకప్రక్క రాధేమో రాత్రిళ్ళు పదింటికి ఇంటికి వస్తూంది...ఇహ, మీరో భారత దేశ సంస్కృతి, చామదుంపా అని పొరాడి సీతను బియ్యేలో సంస్కృతం తీసుకోమంటిరి. ఇప్పు డేమన్నా ఆపిల్ల నాకేదీ బోధపడ్డంలేదో నని మొత్తు కుంటూంది .... మీరేమో—"


ఆకో అడ్డొచ్చారు: "ఆపు త్రిపురం, నువ్వాపు! నేను చెబుతా విను .... ఇంతకూ నువ్వు సెలవిచ్చింది రెండు విషయాలు. ఒకటి—రాధ పెళ్ళి, రెండు—సీతకు ట్యూషన్ .... ఈ రెంటినీ గమనించాలి. అంతేనా?"

"ఆ!"

"ఈమాత్రం దానికి అంత పెద్ద 'నోట్' ఎందుకు రాశావో అర్థంకావడంలేదు."

"నేను ఏమిటి రాశాను?"

"అబ్బే ఏం లేదులే! నువ్వు చెప్పినమాట నేను విన్నానుగా, ఇహ నేను చెప్పేది విను—కృశ్చేవ్ బుకారెస్టులో మాట్లాడుతూ కాశ్మీర్—"



త్రిపురసుందరమ్మ గిరుక్కున లేచి లోపలికి వెళ్ళిపోయింది. కృశ్చేవ్ వాళ్ళావిడ కూడా ఇట్లాగే ఉంటుంది. లేకపోతే ఆ మానవుడు ఇంటిపట్టున ఉండకుండా ఎప్పుడూ దేశాలంబడి తిరుగుతుండ నేల—అని అటయినద జాలిపడ్డారు ఆకో.

—మధ్యాహ్నమే ఆఫీసులో డిప్యూటీ సెక్రటరీ ఎందుకో తన దగ్గరికి వస్తే రాధకు సంబంధం, సీతకు ట్యూషను—ఈ రెండు విషయాలూ అత డితో ప్రస్తావించారు ఆకో. డి. సెక్రటరీ అత్యుత్సాహంతో తల ఆడించి తన గదికొచ్చి అండర్ సెక్రటరీని కేకేశారు. అం. సె. తన సెక్షనాఫీస రుకు సమస్యను వివరించాడు. రామకృష్ణాపురంలో ఉంటున్న ఆ సెక్షనాఫీసర్ ఆ సాయంకాలం తన ప్రక్కింటాయనతో కబుర్లాడుతుండగా ఊపొచ్చింది.

.... అంతే, ఆ పక్కింటాయన రాత్రి ఏడున్నర వేళ భోజనం కూడా చేయకుండా ఆటోరిక్షా తీసుకుని శరవేగంతో లిన్‌లిత్‌గో రోడ్ జేరాడు.

ఆకుపచ్చ కోటాయన భోజనంచేసి చేయి కడుక్కుంటుండగా దర్వాన్ వచ్చి చెప్పాడు—ఆరోజు జిమ్మీని అదరగొట్టిన వ్యక్తి వచ్చాడని. ఆకో ముందు వరండాలోకి వెళ్ళారు.

ఆ వచ్చిన వ్యక్తి సాష్టాంగపడి, లేచి సిగ్గుపడి, భక్తి ప్రపత్తులతో తగుమాత్రంగా వణికి, వచ్చి ఆఖరున అన్నాడు. "తమ ఇంట్లో సంస్కృతం ట్యూషన్ చెప్పేవాళ్ళు కావాలిటగా—"

తల ఆడించారు ఆకో.

"నా ప్రాణమిత్రుడొకాయన ఉన్నాడు పేరి శాస్త్రి అని. అతడు సంస్కృతంలో నిధి" అని వర్ణించాడు పీతాంబరం.

"రెండింటిలో ఒక సమస్య తీరింది, హమ్మయ్య!" అని నిట్టూర్చారు ఆకో. ఆయన పీతాంబరానికి కృతజ్ఞత చెప్పుకున్నారు.

"హన్నన్న .... ఎంతమాట .... రేప్పొద్దున పేరిశాస్త్రిని లాక్కొచ్చి మీ పాదాలగ్గిర పడెయ్యకుండా—" అని సెలవు తీసుకున్నాడు పీత.

అక్కడినుండి పటేల్‌నగర్ వెళ్ళి కళానిలయం లోని పెద్ద ఆఫీసరొకాయనను కలుసుకున్నాడు. అన్నానికి వెళ్ళబోతున్న ఆయన్ని ఆపి ఆయన జీవిత వివరాలడిగి రాసుకున్నాడు. "తెలుగుజాతి బాగుపడాలంటే మీలాటివాళ్ళ జీవితాలు వెలుగులోకి రావాల్సార్—" అని ఆయన్ని ఫోటో తీశాడు. చివరికి సరంజామా అంతా సర్దుకుని బయల్దేరుతూ "సార్ ! మీకు వీలుంటే కాస్త ఈ 'దీపావళి' గేయం వెలుగులోకివచ్చేట్టు చూడండి సార్—" అని రాత్రి పన్నెండింటికి చీకటిలో ఇల్లు చేరాడు.

పొద్దున్నే కళానిలయం పెద్దమీద వ్యాసం రాసి తెనుగుదేశంలో ఒక పత్రిక్కి పంపించాడు. అలాగే ఆ పత్రికకు వరసగా పది వారాలు పదిమందిమీద వ్యాసాలు పంపాడు. పేజీలు నింపడానికి వస్తువు లేని ఆ పత్రికవాళ్ళు ఈ వ్యాసకర్తయొక్క అమోఘమయిన సారస్వత సేవను ప్రశంసిస్తూ ఒక సంపాదకీయమే రాసేశారు !

పీత ఆ సంపాదకీయాన్ని కత్తిరించి, దాన్ని ఇంగ్లీషు తర్జుమాతో సహా ఇంకో పెద్ద ఉద్యోగానికి పెడుతున్న అప్లికేషన్‌తో జతపరిచి పంపాడు.

# పాములనిచ్చెన

ఇంకోరోజు "భాంగ్రా' నృత్యాన్ని గురించిన ఇంగ్లీషు వ్యాసం ఒకటి చదివాడు. పంజాబీ కథకు డొకాయన దగ్గరకు వెళ్ళి "తింటే పుట్కాతే తినవలె, కంటే భాంగ్రాయే కనవలె" నంటూ గేయం చదివేసి ఆయనచే తన గేయాలు కొన్ని పంజాబీలోకి రాయించాడు. అందులో కొన్ని రేడియోవాళ్ళ కిచ్చాడు.

ఇంతలో వచ్చింది రిపబ్లిక్ దినం. ఎముకలు కొరికే చలి. అయినా జనం ఉత్సవాలు తిలకించ డానికి తయారయ్యారు.

ఆకుపచ్చ కోటాయన ఇచ్చిన పాసుతో రాజ్‌పథ్‌కు ఉత్తరంగా రాష్ట్రపతి ఆసనానికి ఎదురుగా కూచున్నాడు పీత. సైనిక విన్యాసాదులు తిలకించాడు. పలుగురికి వినపడేట్టు "ఆ ! రాష్ట్రపతి మావూరి వారే !" వన్నాడు. ఓ డజను

---

ఒకరాత్రి పది గంటలప్పుడు పోలీసు స్టేషనుకు ఫోన్ వచ్చింది.

"సార్ ! నా సైకిల్ ఒకరు తీసుకుపోతున్నారు సార్"

"ఎవరతను? ఎందుకు తీసుకు పోతున్నారు"

"లైట్ లేకుండా చీకట్లో సైకిలు తొక్కుతుంటే పట్టుకెళ్ళాడు సార్. తలమీద ఎర్రని టోపీ వుంటుంది. ఎవరివని అడిగితే పోలీసునని చెప్పాడు సార్ !"

ఆంజనేయులు (రావినూతల)

---

ఫోటోలు తీశాడు. అరఫర్లాంగు దూరంలో లక్షమందిలో ఒకడుగా, కానిస్టేబుల్ చేతికర్ర నీడలో కూర్చుని ఉన్నాడు—రామ్మూర్తి.

రిపబ్లిక్‌దినసందర్భంలో ప్రదానంచేసే బిరుదులను అందుకోవడానికి అనేకులు వచ్చారు. వారిలో ఒకరు మదరాసు నుండి వచ్చిన నారాయణరావు గారు. ఆయన తన గాన మాధురితో తెనుగుదేశాన్ని పాతికేళ్ళనుండి ఉర్రూతలూగించారు. ఆయన్ని దేశం ఈనాడు గుర్తించి సత్కరించింది. బిరుదు ప్రదానంచేసి రాష్ట్రపతి తనతో కరచాలనంచేసి మాటలాడిన క్షణం నారాయణరావుగారి జీవితంలో అతి గొప్పది. స్వర్గమే తన అరచేతికి వచ్చినట్టనిపించింది ఆ క్షణం ఆయనకు. సరిగ్గా ఆ క్షణాన్నే ఒక ఫోటో లాగేశాడు పీత !

మరుసటిరోజు సాయంకాలం అష్టకష్టాలూ పడి, వాకబుచేసి కనుక్కుని, నారాయణరావుగారు బసచేసిన ఇంటిదగ్గర దిగుమతి అయ్యాడు పీత. బయట ఎవరో అడ్డుపెడితే వాళ్ళని తోసుకుని లోపలికి వెళ్ళిపోయి, మాట్లాడకుండా నారాయణ రావుగారి చేతికి ఫోటో ఇచ్చాడు. రావుగారు ఉప్పొంగిపోయారు. ఉపొంగుతో వారింకా ఉండగానే తాప్పన దబుగొంచి ఓ కాగితం తీసి— "మేష్టారూ! ఇది నా గుండెలనుండి వచ్చిన గీతం! దయ్యాలి దీన్ని మీరు గానం! కావాలి నా జన్మ ధన్యం—" అని కూచున్నాడు.

నారాయణరావుగారి గొంతుకలో వెలక్కాయ పడింది. ఆయన, దానిని మింగి, ఈ గీతాన్ని కక్కారి! ఆ తర్వాత చెవులు పిండి వారినుండి ఒక యోగ్యతాపత్రాన్ని పుచ్చుకున్నాడు పీత. మద్రాసు వస్తే తప్పక మీ దర్శనం చేసుకుంటాను—" అని అతడు బయలుదేరుతూండగా అతి త్వరలో ఏ ఖాట్మండుకో వెళ్ళి స్థిరపడితే క్షేమమని తోచింది నారాయణరావుగారికి.

పీత వెళ్ళిన అర ఘంట తర్వాత రామ్మూర్తి వచ్చాడు నారాయణరావుగారి వద్దకు.

"ఏంవోయ్ రామం! నీ కోసం గంటనుండి ఎదురుచూస్తున్నా."

"ఇక్కడకనే బయలుదేరానండి. దారిలో ఇంకో పని తగిలింది. మా ఎదురింటి అబ్బాయిని ఆస్పత్రిలో చేర్పిస్తే వచ్చింది. ఆస్పత్రినుండి బస్సు దొరక్క ఆలస్యమయింది."

"ఓహో ! ఇక్కడకూడా మన్నూ వేయిళ్ళ పూజారివన్నమాట. వెనకటికి బాపట్లలో మీ నాన్నా ఇంతే! అడిగినా అడగక పోయినా అందరి అవసరాలకూ ఆదుకునేవారు...... ఆ చెట్టు కొమ్మరేగా—" అంటూ వాత్సల్యంతో చూచారు.

రామ్మూర్తి నవ్వాడు— "లెండి మేష్టారూ, టైమయింది. చాందినీచౌక్‌లో ఏవో కొనాలన్నారు కదూ—"

మేష్టారు లేచారు. దారిలో రామ్మూర్తికి, యోగ్యతాపత్రం పుచ్చుకున్న గేయకర్త కథ చెప్పారు. అతడు నవ్వి వూరుకున్నాడు........

—పీత అంతకుముందు పెద్ద ఉద్యోగానికి అప్లికేషను పంపిన ఆఫీసుకు, నారాయణరావుగారూ రాష్ట్రపతీ ఉన్న ఫోటోను పంపిస్తూ, "ఇదిగో ఈ ఎడంవైపు ఉన్న ఆయన నాకిచ్చిన యోగ్యతా పత్రం" అంటూ ఉత్తరం పంపాడు. అంతటితో వూరుకోలేదు. అనేక గుమ్మాల దగ్గర పడిగాపులు గాచాడు. అమెరికా అధ్యక్షుడుగా కావడానికి నిక్సన్ పడేంత కృషిచేశాడు. మరి—కృషితో నాస్తి దుర్భిక్షం కదా!

అంచేత ఆ ఉద్యోగం వచ్చింది పీతకు. నెలకు రెండునుండి ఎనిమిదివందలు రూపాయలకు పాకింది చీకటి పాకిపట్టు. ఆరేళ్లయినా రామ్మూర్తి మూడు వందల మెట్టు ఐదులోనే ఉన్నాడు. మరి అతడికి నిచ్చెనలు వేసుకోవడం— తెలియదు గనుక! జీవితాన్నిప్పుడే నేర్చుకుంటున్నవాడు కనుడు, అతడి జీతం రెండువందలు దాటక పోవడం సహజమే.....

నాలుగు రోజుల తర్వాత— ఒకరాత్రి త్రిపుర సుందరమ్మ హెచ్చరించింది వాళ్ళాయన్ని— "ఏమండోయ్! మంచి ముహూర్తాలన్నీ దాటి పోతున్నాయి—"

"ఎక్కడికి?" అన్నారు ఏదో రిపోర్టు చదువుకుంటున్న ఆకుపచ్చ కోటాయన.

"...దాల్లేరది వరబడం...చెప్పేది వినండి—"

ఆ రిపోర్టులో చదివినంతవరకు గుర్తుపెట్టుకుని భార్యామణిని చూశారు ఆకో.

"ముహూర్తాలూ— దాటి—పోతున్నాయి— మన పెద్దమ్మాయి రాధ ఒక ఇంటి కోడలు కావడం లేదూ అని చెప్పొచ్చాను—" అంటూ చెవిటివాడికి శంఖం వూదినట్లు చెప్పింది. త్రిపుర సుందరమ్మ

ఆకో నవ్వారు!

"అలా నవ్వకండి! ఆ నవ్వు చూస్తే నాకు మహా చిరాకేస్తుంది—"

"ఇదిగో త్రిపురం........ఎందుకట్లా అనవసరంగా బాధపడతావు? నువ్వు మూడు నెలల క్రితం ఈ 'ప్రపోజల్' పెట్టావుకదూ, అప్పటినుంచీ ఫైలు నా ఎదుటే ఉంది. చూడగా చూడగా నాకో 'సొల్యూషన్' తోస్తుంది."

"మిమ్మల్ని తోస్తున్నది ఏమిటి?"

ఆకో నవ్వి చెప్పారు. "అబ్బబ్బ! నువ్వుండ నన్ను ఇంకెవరు తోస్తార్లే........ఈ.... ఈ .... ఏదిమన రాధ పెళ్ళి సమస్యకు ఒకానొక—ఒకానొక ఉపాయ—అనగా పరిష్కారం, ఆ!! అద్గదీ, పరిష్కారం తోచుచున్నది—'

"నా దృష్టిలో ఒకబ్బాయి ఉన్నాడు. మనవాడే పోయిన్నెల దాకా మా ఆఫీసులోనే ఉన్నాడు. బియ్యే నాలుగయిదు సార్లు కట్టేసట్లున్నాడు. ఇంకో రెండు మూడు ప్రయత్నాలలో యూనివర్సిటీ వాళ్ళకే ఓపిక హరించిపోయి రాజీకింద డిగ్రీ ఇచ్చేయవచ్చు. ఇహపోతే పైకి రాగల లక్షణాలన్నీ ఉన్నాయి కుర్రవాడిలో. ఏం! ఇంచక్కా పాటలూ అవీ రాస్తాడు, ఫొటోలు తీస్తాడు........"

"ఇహనేం......ఇద్దరూ కలిసి పాడుకోవచ్చు—" అంది త్రిపుర సుందరమ్మ నవ్వుతూ.

"ఆ పాడుకోవచ్చు......కాని అతడి స్వరంకూడా ఆకారంలాగే ఉంటే మాత్రం—"

"ఆ పొదురూ మగవాడికి అందమేమిటి?"

"కుర్రవాడిది మరీ దబ్బపండు ఛాయకాదు—"

"అక్కడికి మీరేదో పసిడిఛాయ అయినట్లు—"

"అది కాదే— నేను— హుం...... అతడి ప్రక్కన నిల్చుంటేనా ఎంతో శ్రేష్ఠమైన తెలుపురంగు వాడిలా————"

"సరెనా లేదులెండి...... సంబంధం నిశ్చయం చేయండి—"

"మరి రాధ ఒప్పుకోవద్దూ—"

"దాన్ని ఒప్పించే పూచీ నాది. ఈ సంబంధాన్ని మట్టుకు చెయ్యి జారనివ్వకండి. మరీ ఈ మధ్య వాడెవడో దిలీప్ సింగట. — తెగ వస్తున్నాడు దానికోసం. వెధవ గడ్డమూ వాడూను........" ఆ దుబ్బుని చూస్తేనే వాలు అగ్గిపెట్టి వెతకబుద్దేస్తుంది—"

"అబ్బ......అందాక పోయిందీ వ్యవహారం— అయితే మరి ఆలస్యం అమృతం విషం—"

"పోన్లెండి. కనుక్కున్నారు కదా!" అని నవ్వింది త్రిపుర సుందరమ్మ........

........ప్రతీ మనిషికీ ఒక పిచ్చి ఉంటుంది. రిటైర్డ్ ఇంజనీర్ శేషయ్యగారికి కవిత్వమంటే పిచ్చి. పెళ్ళయిన కొత్తల్లో వాళ్ళావిడకు! ఆటవెలది, తేటగీతి' లలో ఉత్తరాలు రాసేవారాయన. ఆయన ఇక్కడ అప్పుడప్పుడూ కవితా గోష్ఠులు ఏర్పాటు చేస్తుంటారు. అనవాయితీ ప్రకారం ఉగాది రోజున ఒక గోష్ఠి ఏర్పరిచారు. వూళ్ళో ఉన్న పలుగురు కవితా రాధకుల్ని కేకేశారు. 'చీటికి ప్రాణము ప్రాలుసు' అన్నట్లుగా సభకు ప్రాణము మంత్రిగారుగదా..... అంచేత ఆయన వచ్చారు.

కంసుడూ వెళ్ళాడు శేషయ్యగారింటికి. ఆ పాటికే వచ్చి ముందర వరసలో కూర్చుని ఉన్నాడు పీత. గోష్ఠి మొదలయింది. సభాధ్యక్షుల వరసోక్తులను సభికులు యధోక్తంగా రసించారు. గంటన్నరసేపు సరదాగా గడిచింది కవితా పఠనం ముగిసింది. మంత్రిగారు లేవగా మిగిలినవారూ ఆ పనే చేశారు. కంసుడు లేచాడు. ఎందుకో సందేహం వచ్చి పరిశీలించాడు. పీత కనబడలేదు.! ఆశ్చర్యపడి కంసుడు అందరితోబాటు మేడమెట్లు దిగి వీధిలోకి వచ్చాడు.

అందరివద్ద సెలవు తీసుకున్న మంత్రిగారు కారువైపు తిరగగానే, తలుపు తీసి పట్టుకున్న పీత కనబడ్డాడు.

"ఏంవోయ్!" అని లాంఛనంగా ఆయన పలక

---

పేపరులో 'వాంటెడ్ కాలమ్స్' అన్నీ తిరగవేసి, ముప్ఫయిఆరవ సంవత్సరంలో ప్రవేశించిన ఓ నిరుద్యోగి మరో నిరుద్యోగితో "ఎవరికీ 35 సం॥ దాటిన వారు అవసరం లేదట, ఏం భారత దేశమో!" అనివాపోయాడు.

"అలా అనకండి మరి, 35 సం॥ దాటినవారు మాత్రమే భారత దేశపు ప్రసిడెంటు అవటానికి అర్హులు" అని ఓ దార్చాడు రెండో ఆయన.

జి. పి. మల్లికార్జున్ (న్యూఢిల్లీ)

---

రించారు. సిగ్గు, భయం, భక్తి— అన్నీ తగుపాళ్ళలో కలిపి మొహానికి పూసుకున్నాడు పీత.

ఆయన కారులోపలికి వెళ్ళి కూచున్నారు. అందరూ నిలబడి చూస్తున్నారు. తీసి ఉంచిన కారు తలుపులు మీద చేతిని తీయలేదు పీత.

"పీతాంబరం! నువ్వూ అటొచ్చేట్లయితే రా—" అన్నారాయన. లంకకు ఎగిరిన ఆంజనేయుడిలా కారులోకి ఎగిరిపడ్డాడు పీత. తలుపు మూత పడింది.

కారు బయల్దేరింది.

పైన మేడమీద తివాసీలు తీసి మడవడంలో శేషయ్యగారికి సాయం చేస్తున్న రామ్మూర్తి ఇదంతా గమనించలేదుగాని కంసుడు చూసివెళ్ళి, ఇంటిదగ్గర చలపతికి చెప్పాడు.

"అవునా! అదొక పద్ధతి......అందులో తప్పేముంది—" అని పెరుగన్నం ముగించి ఫ్లాస్కులో నుండి కాఫీ గ్లాసులోకి పోసుకున్నాడు చలపతి.

—మళ్ళా ఆగస్టొచ్చేసరికి ప్రపంచ రాజకీయాలలో అనేక మార్పులు వచ్చాయి. కాశ్మీర్‌లాటి విషయాల మీద మన దేశాన్ని విదేశీయులు సరిగా అర్థం చేసుకోవడం లేదని తెలిసొచ్చింది. కనుక మనదేశంనుండి ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గం బయలుదేరి యూరప్పు, ఇంగ్లండు, పర్యటిస్తే— అంతర్జాతీయంగా మన సంబంధాలు బాగుపడతాయని తొమ్మిదో మంత్రిగారన్నారు. ఆ మేరకు ఆ శాఖ సెక్రటరీ వల్లసూటాయన ఏర్పాట్లు మొదలెట్టారు. సాంస్కృతిక ప్రతినిధి వర్గానికి ప్రసిద్ధ గాయకులు నారాయణరావుగారిని నాయకుడిగా సూచించారు. వల్లసూటాయనకు, క్లబ్బు మిత్రుడు ఆకుపచ్చ కోటాయన—వాళ్ళావిడఒకటికి నాలుగుసార్లు చెప్పగా పీతాంబరాన్ని లిస్టులో వేయించారు. ఇది తెలిసిన నారాయణరావుగారు ప్రతినిధివర్గంనుండి తప్పుకున్నారు. అప్పుడు పీతాంబరమే నాయకుడయాడు.! యూరప్పుకు బయలుదేరాడు............

"వేణుగాన ధురీణుడు మనోహరమూర్తి ఈ సాంస్కృతిక రాయబారులలో లేకపోవడం దారుణం! అన్నాడు ఆ ప్రతినిధివర్గం లండన్‌లో దిగిన పత్రికా వార్త అప్పుడే చదివిన రామ్మూర్తి.

"అనగా అనగా మీ ఇంట్లో రేన్నెల్లుండి చెప్పకుండా వెళ్ళిపోతూ, అడగకుండా తీసుకెళ్ళిన రెండు కుర్చీలను వెనక్కివ్వకుండానే— విదేశాలకు చెక్కేసిన వాడిన్ని ఏమంటారు?—" అని ప్రశ్నించాడు కంసుడు.

"కాలుడు అనవచ్చు—" అని సూచించాడు. ఈ మారు పేర్ల విషయంలో పెద్ద రిసెర్చి చేసిన చలపతి.

రామ్మూర్తి నవ్వాడు.

"నవ్వకోయ్!........ ఈ అన్యాయం చూస్తే మనసు దహించుకు పోతుంది. అర్హత కలవారందరూ మారుమూలల మగ్గుతూ ఉంటే ఈ.....ఈ... పనికిరాని..........వీళ్ళందరూ మన డబ్బుతో విదేశాలూరేగడమా—" అని మండిపడ్డాడు. కంపల్సరీ డిపాజిట్ విషయాన్ని మరవలేని కంసుడు.

ఈ డైలాగు విని విసుక్కున్నాడు చలపతి. "అబ్బా కంసనాధం! అప్పుడప్పుడూ నువ్వు అజ్ఞానంలో పడిపోతుంటావు..... ఆడ కుతూళ్ళున్నవాడు ఆ మాత్రం ఆదుకోవడం సహజం. రేపు పెళ్ళయి నీకూ నలుగురు కూతుళ్ళు పుడితే తెలుస్తుంది. అందువలన చిట్టితండ్రీ! ఈ రొట్టె మీద కాస్త అదిగో, ఆ 'జామ్' పూసి రామ్మూర్తికివ్వు! నువ్వు నిమ్మరసంలో ఇంత ఐసుముక్క వడేసి తాగు—"...

— ఆ రోజు సాయంకాలం లండన్‌లో ఒక పెద్ద పత్రికా కార్యాలయంలో ఆ పత్రిక సంపాదకుడు, పదే పదే ధన్యవాదాలు తెలిపాడు :

"మిస్టర్— అంబర్! మీరెంతో దయతో బహూకరించిన ఈ శిల్పం బ్రహ్మాండంగా ఉంది!" అని పీతతో కరచాలనం చేశాడు. వాళ్ళిద్దరి మధ్య ఉన్న పెద్ద టేబిల్ మీద—తటాకం మధ్య తామర పువ్వులా నిలిచి ఉంది 'వీణాపాణి' శిల్పం!

తృప్తిగా నవ్వాడు పీత. 'ఇతడి ద్వారా రేపో ఎల్లుండో డ్యూక్‌గారిని కలుసుకోవాలి' అనుకున్నాడు.

నా జీవితంలో ఇలాంటివెన్నో చూశాను.— అన్నట్లుగా నెమ్మదిగా, నిండుగా పారుతోంది థేమ్సునది! ★